నమస్తే తెలంగాణ
శనివారం 18 నవంబర్ 2023

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలే..

- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- బీఆర్ఎస్‌లోకి దేవునిపడకల్ కాంగ్రెస్ నాయకులు

తలకొండపల్లి, నవంబర్ 17: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కోరి కష్టాలు తెచ్చుకున్నట్లేనని, కర్ణాటకలో ఉన్న కరెంట్ కష్టాలు మనకు తప్పవని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. తలకొండపల్లి మండలంలోని దేవునిపడకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన 50 మంది నాయకులు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరిశంకర్, ఓరుగంటి వెంకట్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ తిరుపతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మె ల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృ ద్ధి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికీ చేరుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. రైతుబంధు, రైతుబీమా, ఎకరాకు 5వేల చొప్పున రెండు పంటలకు పెట్టుబడి సాయం, 24గంటల ఉచిత విద్యుత్, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లతో పాటు రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రవి, అంబటి లింగయ్య, రమేశ్, జంగయ్య. స్వామి, మద్దూరి సత్యం, జంగయ్య, మల్లేశ్, రవి, గణేశ్, వెంకటేశ్, ఆంజనేయులు, శ్రీను, రాజు, మల్లేశ్, మహేశ్ పాల్గొన్నారు.




గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

కల్వకుర్తి, నవంబర్ 17: అధికారం కోసం అర్రులు చాస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మితే నట్టేట మునిగినట్టేనని కల్వకుర్తి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్ హెచ్చరించారు. ఈ నెల 19న సాయంత్రం 3గంటలకు కల్వకుర్తి పట్టణంలోని డబుల్ బెడ్రూం ఇండ్ల పక్కన ప్రభుత్వ సర్వే నెంబర్ భూమి 99లో నిర్వహించనున్న ప్రజాఆశీర్వాద బహిరంగ ఏర్పాట్లను శుక్రవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పరిశీలించారు. ఈ క్రమంలోనే ఆయన సమక్షంలో చారగొండ మండలం చంద్రాయణ్‌పల్లికి చెందిన 20మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ప్రజా ఆశీర్వాద సభకు దాదాపు లక్ష మందిని సమీకరిస్తున్నామని, విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## జైపాలన్న గెలుపు.. అభివృద్ధికి మలుపు

- ఏఎంసీ వైస్ చైర్మన్ గిరియాదవ్

ఆమనగల్లు, నవంబర్ 17: ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గెలుపు అభివృద్ధికి మలుపు అని ఏఎంసీ వైస్ చైర్మన్ గిరియాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు జంగారెడ్డిపల్లిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుడ్డు ఆంజనేయులు యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలతో పాటు, మ్యానిఫెస్టో ఓటర్లకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ చైర్మన్ గిరి యాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ మాట్లాడుతూ రూ.400 కే గ్యాస్ కావాలన్నా, నిరుపేద మహిళలకు నెలకు రూ.3వేల పింఛన్ కావాలన్నా, ఎకరాకు రూ.16 వేల రైతుబంధు రావాలన్నా, రైతుబీమా అందాలన్నా, దళితబంధు కొనసాగాలన్నా కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో జంగారెడ్డి మాజీ వార్డు సభ్యులు అల్లాజీ, పబ్బు పరమేశ్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఖలీల్, కార్యనిర్వాహక అధ్యక్షుడు చుక్క నిరంజన్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోట శ్రీనివాస్, గుత్తి బాలస్వామి, ఉప్పుల రాములు, తల్లోజు రామకృష్ణ, కమఠం వెంకటయ్య, ఎంగలి రఘు, జహంగీర్, ఎనుమల్ల రమేశ్, తోట కృష్ణ, బైకాని యాదయ్య, కంబాల పల్లి అల్లాజీ, జంతుక జంగయ్య, పర్వతాలు, గణేశ్, జంతుక గిరి, దుడ్డు శ్రీశైలం, లాలయ్య, ఏఎంసీ డైరెక్టర్ రమేశ్ నాయక్, బీఆర్ఎస్ యూత్ వింగ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మరోసారి ఆశీర్వదించండి

తలకొండపల్లి, నవంబర్ 17 : తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పాలన అందాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్జాల్‌లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ శేఖర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, విజయ్, లింగం, సాయి, కృష్ణయ్య, జంగయ్య, వెంకటయ్య, బందులాల్, యాదయ్య, మహేశ్, రాములు, శ్రీరాములు, రామకృష్ణ, మల్లయ్య, పరంధాములు, వెంకటయ్య, రాజు, రాఘవేందర్, ప్రసాద్, ఎల్లయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.



వెల్జాల్‌లో ప్రచారం చేస్తున్న శ్రీనివాస్‌యాదవ్

## భారీ మెజార్టీతో గెలిపించుకుందాం



వెల్దండలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెల్దండ, నవంబర్ 17 : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పెద్దాపూర్, తిమ్మినోనిపల్లి, అజిలాపూర్, కొట్ర, చౌదర్‌పల్లి, రాచూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా గురువారం నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. .గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రచార కరపత్రాలు పంచి పెట్టారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ప్రజల సంక్షేమాభివృద్ధి కోసం జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలుపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, చొక్కన్నపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వెల్దండ ఎంపీటీసీ నిరంజన్, యాదగిరి, ఆనంద్, శంకర్, ప్రభాకర్, కృపానందం, రాము, అర్జున్, శేఖర్, రవి, బాలరాజు, చంద్రశేఖర్, వెంకటయ్య, ప్రసాద్, ఈదులపల్లి శ్రీనివాసులు, శ్రీకాంత్, రాజు, శివ, వెంకటయ్య, వెంకట్‌ముదిరాజ్, ఎంఎస్‌గౌడ్, నిరంజన్‌గౌడ్, మల్లయ్య, బాలకృష్ణ, సాయిలు, మట్టపర్వతాలు గౌడ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే నాణ్యమైన కరెంటు



ముచ్చర్ల పల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఊర్కొండ, నవంబర్ 17: బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రజలకు నాణ్యమైన కరెంటు అందుతున్నదని నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ, కరాటే అధ్యక్షుడు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి, మండల నాయకులు జంగయ్య అన్నారు. శుక్రవారం వారు ఊర్కొండ, ఊర్కొండ పేట, జకనాలపల్లి, ఇప్పపహాడ్, ముచ్చర్ల పల్లి, రేవల్లి, గుడిగానిపల్లిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రాజయ్య, నాగోజీ, రాజశేఖర్ రెడ్డి, కదిరె శేఖర్‌యాదవ్, దుబ్బరవి, మాజీ సర్పంచ్ కృష్ణగౌడ్, ధర్మేందర్ రెడ్డి, మల్లేశ్ గౌడ్, కొండ గిరి, చంద్రకాంత్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ రావాలి



కడ్తాల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కడ్తాల్, నవంబర్ 17: గ్రామాల్లో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావాలని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని, మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు బాగుపడ్డారని పేర్కొన్నారు. నియోజకవర్గం అభివృద్ధి సాధించాలంటే జైపాల్‌యాదవ్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, లక్ష్మణాచారి, నర్సింహ, చెన్నయ్య, గణేశ్‌గౌడ్, రామచంద్రయ్య, పాండునాయక్, ఇర్షాద్, భిక్షపతి, యాదయ్య, చెన్నయ్య, పాండు, జంగయ్య, మహేశ్, శ్రీకాంత్, అంజి, వెంకటేశ్, సురేశ్, మధు, మణికంఠ, మల్లేశ్, బాబులు, రాజు పాల్గొన్నారు.

## కడ్తాల్‌లో పోలీసుల కవాతు

కడ్తాల్, నవంబర్ 17: ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ శివప్రసాద్ అన్నారు. శుక్రవారం ఉదయ సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని ప్రధాన వీధులగుండా కేంద్ర బలగాలతో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు.

## జోరుగా బీఆర్ఎస్

# ఇంటింటి ప్రచారం

కల్వకుర్తి, నవంబర్ 17: కారు గుర్తుకు ఓటువేద్దాం.. బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని కోరుతూ శుక్రవారం కల్వకుర్తి మున్సిపాలిటీతో పాటు మండలంలోని పలుగ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంచుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. మరోసారి కల్వకుర్తి ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్‌ను ఎన్నుకుందామని పిలుపునిచ్చారు. కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.



కల్వకుర్తి విద్యానగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు కిశోర్‌రెడ్డి



కల్వకుర్తి మండలం మార్చాలలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కల్వకుర్తి మండలం పంజుగులలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న భారత జాగృతి గణేశ్